క్లుప్తంగా

సమైక్యత శిబిరంలో తెయూ విద్యార్థులు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నాగ్‌పూర్‌లోని ఆర్‌టీఎం యూనివర్సిటీ లో ఫిబ్రవరి 26 నుంచి మార్చి 4వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి తెయూ అనుబంధ కళాశాలల నుంచి పది మంది విద్యార్థులు తరలివెళ్లారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ కే.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వలంటీర్లలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికివస్తాయన్నారు. ఈ శిబిరానికి బాన్సువాడలోని ఎస్‌ఆర్‌ఎన్‌కే కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవరాజ్ రాజేష్ పర్యవేక్షిస్తారన్నారు. వలంటీర్లు రాజేష్, వందన, శృతిక, గోకుల్, నాగలక్ష్మి, దశరథ్, ఉమేష్, మనీషా, కళ్యాణ్, ప్రమీల ఉన్నారు. సోమవారం జరిగిన వక్తృత్వ పోటీల్లో వలంటీర్ వందన పాల్గొన్నారు.

జన్నేపల్లి రోడ్డుకు మరమ్మతులు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం సారంగపూర్ ఎక్స్‌రోడ్డు జన్నేపల్లి మార్గంలో గల రోడ్డుకు మోక్షం లభించింది. ఆర్ అండ్‌బీ అధికారులు సారంగపూర్ ఎక్స్‌రోడ్డు నుంచి జన్నేపల్లి మార్గమధ్యలో గల శ్రీనగర్ గ్రామం వరకు దెబ్బతిన్న రహదారిపై కొత్త రోడ్డును వేస్తున్నారు. రూ. 2కోట్ల 53లక్షలతో మొత్తం 6కి.మీ మేర రోడ్డును నిర్మిస్తున్నారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన తునికాకు ఇవ్వండి



ధర్పల్లి: బీడీ కార్మికులకు నాణ్యతతో కూడిన తునికాకును సరఫరా చేయాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చార్‌భాయ్ బీడీ కంపెనీ మేనేజర్ సత్యంకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కార్మికులకు నెలకు 26రోజుల పనిదినాలు కల్పించాలని కోరారు. బీడీ కార్మికులు తదితరులు ఉన్నారు.

బాలల హక్కులను రక్షించాలి



ధర్పల్లి: నేటి సమాజంలో బాలల హక్కులను పరిరక్షించాలని, మనందరి బాధ్యత అని ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ నల్లసారిక, కార్యదర్శిగా ఎంపీడీవో నటరాజ్, కన్వీనర్‌గా సీడీపీవో సౌందర్య, సభ్యులుగా ఎస్సై, మహిళా సంఘాల ప్రతినిధులను నియమించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఈ కమిటీ పనిచేస్తుందని వారు తెలిపారు.

జీవాలకు నట్టల మందు పంపిణీ



సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి, పందిమడుగు, తాటిపల్లి గ్రామాల్లో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు లనువేశారు. మండల పశువైద్యాధికారి బాబురావు, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, తిరుపతి, వెటర్నరి అసిస్టెంట్ చంద్రశేఖర్, సతీష్, మౌనిక, పెంపకందారులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఉపసర్పంచ్ రిత్విక్, వైద్య సిబ్బంది కృష్ణ, పోశెట్టి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కుటుంబరావు సంతాప సభ

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి కుటుంబరావు సంతాప నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీశ్రేణులు ఆయనకు నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, నాయకులు పెద్ది వెంకట్ రాములు, వెంకటేష్, లత, లింగం ఉన్నారు.

నిరుపయోగంగా ఆర్‌యూబీ

- మాధవనగర్ రైల్వేగేట్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం
- ఆర్‌వోబీ నిర్మాణం నేపథ్యంలో త్వరలో మాధవనగర్ రైల్వేగేట్ మూసివేత?
- ప్రత్యామ్నాయ మార్గమే ఈ ఆర్‌యూబీ
- బ్రిడ్జి కింద నీటి నిల్వతో నిలిచిన వాహనాల రాకపోకలు




మాధవనగర్ శివారులోని ఆర్‌యూబీ కింద చేరిన నీరు.. బ్రిడ్జి కిందకు వస్తున్న పంటపొలాల్లోని నీరు

నిజామాబాద్ సిటీ: మాధవనగర్ ఆర్మూర్ బైపాస్ రోడ్డు మార్గంలో నిర్మించిన ఆర్‌యూబీ(రైల్వే అండర్ బ్రిడ్జి) నిరుపయోగంగా మారింది. వాహనదారులకు, గ్రామశివారులోగల ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఆర్‌యూబీ, అధికారుల ప్రణాళిక లోపం కారణంగా పనికిరాకుండా పోతోంది. దీంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

రైల్వేగేట్ ఎత్తేసి..

మాధవనగర్ రైల్వేగేట్‌కు సమీపంలో గతంలో మరో రైల్వేగేట్ ఉండేది. ఈ మార్గంలో పెద్దగా రాకపోకలు లేకపోవటంతో రైల్వేశాఖ రైల్వేగేట్‌ను ఎత్తివేసి ఆర్‌యూబీ నిర్మించింది. దీంతో గ్రామస్తులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే వీరి సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. ఆర్‌యూబీ కిందకు వ్యవసాయ పంటలకు వదిలే నీళ్లు, వర్షాకాలంలో వానా నీళ్లు పెద్ద ఎత్తున బ్రిడ్జి కిందకు చేరి నిలిచి ఉంటున్నాయి. దీంతో గ్రామస్తులు, వాహనదారులు ఆర్‌యూబీ కింద నుంచి రాకపోకలు కొనసాగించలేకపోతున్నారు. మాధవనగర్ గ్రామం నుంచి ఆర్మూర్ రోడ్డు బైపాస్‌రోడ్డుకు వెళ్లాలంటే ఉన్న ఏకైక మార్గం ఈ ఆర్‌యూబీనే. ప్రస్తుతం ఈ మార్గం ఉన్నా.. లేనట్లుగా మారింది.

సరైన ప్రణాళిక లేక..

ఆర్‌యూబీ నిర్మించినప్పుడు బ్రిడ్జి కింద ఎటువంటి నీళ్లు నిల్వ ఉండకుండా అధికారులు సరైన విధంగా ప్లాన్ చేయకపోవటంతో ఆర్‌యూబీ నిరుపయోగంగా మారుతోంది. గ్రామస్తులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే మాధవనగర్ రైల్వేగేట్ మీదుగా బైపాస్‌రోడ్డుకు చేరుకుని అక్కడి నుంచి తమ వ్యవసాయ భూములకు చేరుకుంటున్నారు. మాధవనగర్ ఆర్‌వోబీ నిర్మాణం నేపథ్యంలో త్వరలో రైల్వేగేట్‌ను మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు ఇటీవల పేర్కొన్నారు. రైల్వేగేట్ మూసివేస్తే డిచ్‌పల్లి వైపు ఎలా వెళ్లేది అంటూ స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అలాగే రైల్వేగేట్ మూసివేస్తే బోర్గాం(పీ), వినాయక్‌నగర్, శివాజీనగర్, ఎల్లమ్మగుట్ట ప్రాంతాలకు చెందిన వారు కంఠేశ్వర్ మీదుగా బైపాస్‌రోడ్డు మార్గం గుండా తమ ప్రాంతాలకు చేరుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల దాదాపు 10 కిలో మీటర్ల దూరభారం పడుతుంది. అదే మాధవనగర్ ఆర్‌యూబీ కింద నీరు లేకపోతే సులభంగా బైపాస్ రోడ్డు చేరుకుని అక్కడి నుంచి డిచ్‌పల్లి వైపు చేరుకోవచ్చు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి ఆర్‌యూబీ కింద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్‌యూబీని బాగు చేయాలి..



మాధవనగర్ ఆర్‌యూబీ నిర్మాణం సక్రమంగా జరుగలేదు. బ్రిడ్జి కింద నీరు చేరడంతో నీటిని ఎత్తిపోసేందుకు ఒక మోటర్‌ను పెట్టారు. కానీ ఈ మోటర్‌ను దొంగలెత్తుకెళ్లారు. అప్పటినుంచి దీనిగురించి పట్టించుకునేవారే లేరు. అటువైపు వెళ్లాలంటే రైల్వే గేట్ మీదుగా వెళ్లవలసి వస్తోంది. దీనివల్ల దూరం అవుతోంది. అధికారులు ఆర్‌యూబీ కింద నీరు నిల్వ లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి.

–ప్రమోద్‌కుమార్, 4వ డివిజన్ కార్పొరేటర్

నీటి నిల్వకుండా చూడాలి..



ఆర్‌యూబీ కింద వేసవి కాలం తప్పా.. చలికాలం, వానాకాలంలో నీళ్లు నిల్వ ఉంటున్నాయి. దీనివల్ల వ్యవసాయ పనులకు ఆటంకాలు కలుగుతున్నాయి. త్వరలో మాధవనగర్ రైల్వేగేట్ మూసివేస్తే ఆర్‌యూబీ కిందనుంచే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి ఈ మార్గాన్ని తక్షణమే బాగుచేయాలి. లేదంటే ప్రయాణ దూర భారం పెరుగుతుంది.

–వేణు, మాజీ ఎంపీటీసీ, మాధవనగర్

నిందితుడిని కఠినంగా శిక్షించాలి




తెయూలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు.. నగరంలో..



టీజీవీపీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ సిటీ/మోపాల్ / తెయూ(డిచ్‌పల్లి): సీనియర్ వేధింపులకు బలైన కాకతీయ మెడికల్ కాలేజ్ విద్యార్థిని ప్రీతి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని, ఆమె మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంతోపాటు, తెయూలో, పలు గ్రామాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నగరంలో టీజీవీపీ, పీడీఎస్‌యూ, ఎన్‌ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు, బంజార సంఘాల నేతలు నిరసన ప్రదర్శలను నిర్వహించారు. అలాగే పలు చోట్ల సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. ప్రీతి మృతికి కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఉపసర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



ఎన్టీఆర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న బంజారా సంఘం నాయకులు



నగరంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..



తెయూ క్యాంపస్‌లో ఏఎస్‌ఏ ఆధ్వర్యంలో..



మంచిప్ప గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో..

నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

ఖలీల్‌వాడి: కరెన్సీ నోట్లపై బీఆర్ అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని 'కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి' జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన ఫిబ్రవరి 1న విశాఖపట్నం నుంచి చేపట్టిన 'ప్రజాపోరు రథయాత్ర' సోమవారం నిజామాబాద్‌కు చేరుకుంది. ఈసందర్భంగా పరుశురామ్ మాట్లాడుతూ.. నోట్లపై బీఆర్ అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాత్రలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతు అందించాలన్నారు. నాయకులు చందక్ దేవదాస్, అందెల దీపక్, చిన్నా నాయక్, ఆశ నారాయణ, బాలరాజు నాయక్, అన్వేష్, వినయ్, పులి జయపాల్, వివిధ సంఘాల నాయకులు యాత్రకు సంఘీభావం తెలిపారు.



నగరంలో మాట్లాడుతున్న నాయకులు

ఆధ్యాత్మికం

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం అశోక్‌ఫారంలో వైభవ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈసందర్భంగా ఆలయంలో మహా పూర్ణాహుతి, స్వామివారికి చక్రస్నానం, ఆరగింపు, తీర్థప్రసాద గోష్ఠి, ఏకాంత సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అర్చకులు నంబి నరసింహాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ అర్జున్‌రావు, వైస్ చైర్మన్ సంజీవ్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట అన్నదానం

సుభాష్‌నగర్: నగరశివారులోని కలెక్టరేట్ ఎదుట ప్రజాసేవ సైన్యం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం ఏర్పాటుచేశారు. ప్రజావాణి కార్యక్రమానికి వినతులు ఇచ్చేందుకు జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదుదారులు వస్తుండటంతో, వారి కోసం అన్నదానం ఏర్పాటుచేశామని ప్రజాసేవ సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్న విఠల్ తెలిపారు. ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

సంక్షిప్తం

తెయూ వీసీకి సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ రవీందర్‌ను వారు సన్మానించారు. కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘన నివాళి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం సారంపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లపు యాదేష్ తల్లి శుక్రవారం మృతిచెందింది. దీంతో సోమవారం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'కాకతీయ కళాశాలలో వర్క్‌షాప్'



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో సోమవారం రీజెన్సీ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆధ్వర్యంలో 'పరిశ్రమ- ప్రాముఖ్యత'పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. హోటల్ మేనేజ్‌మెంట్ విద్య ద్వారా దేశవిదేశాల్లోని ఉత్తమ హోటళ్లలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఐస్ కార్వింగ్, బాటిల్ ఫ్లేరింగ్‌లలో రీజెన్సీ నిపుణుల బృందం మెళకువలు, శైలులను ప్రదర్శించారు.

నియామకం..



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన మురళి పటేల్ సిద్దిపేటలోని కొమురవెల్లి మల్లన్న మున్నురుకాపు నిత్యాన్నదాన సత్రం ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్, రాష్ట్ర మహిళా సంక్షేమ బోర్డు చైర్మన్ ఆకుల లలిత సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం




మోపాల్‌లో ఫిట్‌నెస్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.. నిధుల మంజూరు పత్రాలను అందజేస్తూ..

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- మోపాల్‌లో ఫిట్‌నెస్ క్లబ్ ప్రారంభం

మోపాల్(నిజామాబాద్‌రూరల్)/జక్రాన్‌పల్లి: రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన నివాసంలో సోమవారం మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌కు చెందిన పలు కుల సంఘాలకు, జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో వివిధ కుల సంఘాలకు పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. నిధులు మంజూరు చేసినందుకు కులసంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.

అలాగే మోపాల్ మండల కేంద్రం శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిట్‌నెస్ క్లబ్‌ను ఆయన ప్రారంభించారు. ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, నిర్వాహకుడు నవనీత్‌రెడ్డి, సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఉపసర్పంచ్ రిత్విక్, నాయకులు కన్నీరాం, సాయిలు, అనిల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్జీల బతుకు భారం

- రెడీమేడ్ వస్త్రాల రాకతో కనుమరుగవుతున్న టైలర్ దుకాణాలు
- నేడు టైలర్స్ డే

సిరికొండ: దర్జీ వృత్తి(టైలరింగ్) అంటే ఆనాటి రోజుల్లో ఒక వెలుగు వెలిగింది. ప్రస్తుతం రెడీమేడ్ వస్త్రాల వ్యవస్థ రావడంతో దర్జీ వృత్తి క్రమేణా మసకబారుతు వస్తోంది. కొన్నేళ్ల క్రితం శుభకార్యాలు, పండుగలు వస్తున్నాయంటే దర్జీలకు చేతి నిండా పని ఉండేది. పల్లెల్లో, పట్టణాల్లో దర్జీలను ఎంతో ఆదరించేవారు.

కానీ రెడీమేడ్ దుస్తుల రాకతో వారి జీవనమే మారిపోయింది. నేడు శుభకార్యాలు, పండుగలు ఉన్నాయంటే వినియోగదారులు రెడీమేడ్ దుకాణాల్లోకి ఇలా వెళ్లి, అలా దుస్తులను కొనుగోలు చేస్తున్నారు. దీంతో దర్జీలకు తగినంత పని దొరక్క ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. మరికొందరు గత్యంతరం లేక దర్జీ వృత్తిలోనే కొనసాగుతున్నారు. రెడీమేడ్ దుస్తులు తక్కువ ధరలో లభిస్తుండటంతో గిరాకీలు లేక చాలా మంది దర్జీలు తమ వృత్తిని వదులుకుంటున్నారు. దీంతో టైలర్ దుకాణాలు కనుమరుగవుతు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవానలి దర్జీలు కోరుతున్నారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు గట్ల స్వామి. గడ్కోల్ గ్రామంలో దర్జీ వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాడు. రెడీమేట్ వస్త్రాల రాకతో ప్రస్తుతం పని లేకపోవడంతో వడ్లు ఆరబెట్టుకోవడానికి వినియోగించే తాటి పత్రులు కుడుతు జీవనం నెట్టుకొస్తున్నాడు.

ప్రభుత్వం ఆదుకోవాలి..



ఒకప్పుడు దర్జాగా బతికిన దర్జీలు నేడు చేతినిండా ఉపాధి దొరక్క దుర్భర జీవితాలను గడుపుతున్నారు. దర్జీలను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న యూనిఫాంలను స్థానికంగా గ్రామాల్లోనే దర్జీల చేత కుట్టించాలి. దీంతో వారికి ఉపాధి దొరికినట్లవుతుంది.

– కొక్కు ప్రసాద్, మేరు సంఘం మండలాధ్యక్షుడు, సిరికొండ

సమాచారం..

నేడు ఉచిత కంటి శిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పెన్షనర్స్ భవనంలో మంగళవారం హైదరాబాద్ గ్లోబల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగత్‌రెడ్డి, దయాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ స్కీం కింద ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 94403 54683, 93964 37571ను సంప్రదించాలన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,800	వెండి (కిలో)	67,750
22 క్యారెట్స్	52,355	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	25	క్యాప్సికం	12	25
బెండకాయ	50	70	గాజరుగడ్డ	10	20
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
చిర్నుసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	8	15
వంకాయ	6	15	గోబిపువ్వు	15	30
పాలకూర	12	25	బీట్‌రూట్	15	30
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– సార్– 1.45,7.45
వినరో భాగ్యము విష్ణుకథ –4.45
స్క్రీన్–2– వినరో భాగ్యము విష్ణుకథ–1.45, 7.55,10.30
స్క్రీన్–3– కొనసీమ –1.55,7.55
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– సెల్ఫీ–(హిందీ)–10.40,4.40,10.40
యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –1.50, 7.50,10.30
స్క్రీన్–2 – సెల్ఫీ –(హిందీ)–12.00
సార్ – 3.15, 10.00
పఠాన్–(హిందీ)–6.30
స్క్రీన్–3– సెల్ఫీ–(హిందీ)–1.10,7.20
కొనసీమ–4.20,10.30
స్క్రీన్–4– వినరో భాగ్యము విష్ణు కథ –12.40, 4.00, 7.00
పఠాన్ –హిందీ–10.20

దేవి – సార్
నటరాజ్ – యాంట్–మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్ – వాల్తేరు వీరయ్య
శ్రీదేవి – మిస్టర్ కింగ్స్
విజయ్ – వినరో భాగ్యము విష్ణు కథ